పోటీ ప్రపంచంలో కంప్యూటర్ జ్ఞానం తప్పనిసరి

● మాజీ మంత్రి జగదీశ్‌రెడ్డి

సూర్యాపేట అర్బన్: విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతున్న మాజీ మంత్రి జగదీశ్‌రెడ్డి

సూర్యాపేట అర్బన్, మార్చి 10: ప్రపంచంతో పోటీ పడాలంటే తప్పకుండా ఇంగ్లీష్, కంప్యూటర్ పరిజ్ఞానం ఉండాలని మాజీ మంత్రి, సూర్యాపేట ఎమ్మెల్యే గుంటకండ్ల జగదీశ్‌రెడ్డి అన్నారు. బ్రైట్ చైల్డ్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో సూర్యాపేట జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాలలో ఏర్పాటు చేసిన కంప్యూటర్ ల్యాబ్‌ను సోమవారం ఆయన సందర్శించారు. ఈ సందర్భంగా విద్యార్థులతో ఏర్పాటు చేసిన సమావేశంలో మాట్లాడారు. జీవితంలో ఏది సాధించాలన్నా పాఠశాలలోనే పునాదులు పడుతాయన్నారు. అవసరానికి ఇంగ్లీష్ నేర్చుకోవాలని, మాతృభాషను మర్చిపోవద్దని సూచించారు. స్వచ్ఛంద సంస్థల సేవలను సద్వినియోగం చేసుకొని విద్యార్థులు అభివృద్ధిలోకి రావాలని ఆకాంక్షించారు. అనంతరం ఇటీవల నిర్వహించిన రాష్ట్రస్థాయి పోటీల్లో పాల్గొని 100కే రన్‌లో మూడో బహుమతి సాధించిన విద్యార్థులకు షీల్డు అందజేసి అభినందించారు. కార్యక్రమంలో హెచ్ఎం గోలి పద్మ, ఫౌండేషన్ బాధ్యులు పాడిశెట్టి కృష్ణ, జిడ్డు సూర్య, కంచం వంశీ, మేకల అఖిల్ తదితరులు పాల్గొన్నారు.

ఆంజనేయస్వామి విగ్రహం ఆవిష్కరణ

సూర్యాపేట టౌన్: జిల్లా కేంద్రంలోని విజయాంజనేయస్వామి ఆలయంలో తెలంగాణ జాగృతి రాష్ట్ర నాయకుడు రంగినేని ఉపేందర్‌రావు ఏర్పాటు చేసిన 12 అడుగుల ఆంజనేయస్వామి విగ్రహాన్ని మాజీ మంత్రి జగదీశ్‌రెడ్డి సోమవారం ఆవిష్కరించి ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆంజనేయస్వామి ఆశీస్సులు ప్రజలందరిపై ఉండాలని అన్నారు. కార్యక్రమంలో మాజీ జడ్పీటీసీ జీడి భిక్షం, మాజీ కౌన్సిలర్ సలిగంటి సరితవీరేందర్, జిల్లా గ్రంథాలయ మాజీ చైర్మన్ నిమ్మల శ్రీనివాస్ గౌడ్, ఆలయ కమిటీ అధ్యక్షుడు మండల్‌రెడ్డి వెంకటరెడ్డి, నాగవెల్లి ప్రభాకర్, కీసర అంజన్‌రెడ్డి, వనమా సుభాశ్, నాగవెల్లి దశరథ, హనుమంతరావు, వెంకటరెడ్డి, అర్చకులు వరదాచార్యులు, రఘువరాచార్యులు, బీఆర్ఎస్ నాయకులు రాజీవ్‌సాగర్, డాక్టర్ కరుణాకర్‌రెడ్డి, మద్దెల వీరస్వామి, మొరిశెట్టి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

పెన్‌పహాడ్: మండల పరిధిలోని గూడెపు కుంట తండాకు చెందిన బీఆర్ఎస్ నాయకుడు భూక్య రవీందర్ తల్లి బంగారి (75) అనారోగ్యంతో ఆదివారం రాత్రి మరణించగా కుటుంబ సభ్యులను మాజీ మంత్రి జగదీశ్‌రెడ్డి పరామర్శించారు.

'ఎండిన పంటలకు నష్ట పరిహారం చెల్లించాలి'

ఎస్సారెస్పీ కాల్వలో దిగి నిరసన తెలుపుతున్న నాయకులు

మునగాల, మార్చి 10: నీళ్లు లేక ఎండిన పంటలకు ఎకరాకు రూ.30 వేల చొప్పున నష్ట పరిహారం చెల్లించాలని సీపీఎం మండల కార్యదర్శి బుర్రి శ్రీరాములు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సోమవారం నేలమర్రి గ్రామ రెవెన్యూ పరిధిలో ఎండిన పంటలను సీపీఎం ఆధ్వర్యంలో పరిశీలించారు. అనంతరం ఎస్సారెస్పీ కాల్వలోకి దిగి నిరసన తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉత్తమ్‌కుమార్‌రెడ్డి నీటిపారుదల శాఖ మంత్రిగా ఉండి కూడా మునగాల మండలంలో పంటలు ఎండిపోతున్నా పట్టించుకోకపోవడం బాధాకరమన్నారు. ఇప్పటికైనా ఎండిపోతున్న పంటలకు నీటిని విడుదల చేసి రైతాంగాన్ని ఆదుకోవాలని కోరారు. కార్యక్రమంలో సీపీఎం నాయకులు చందా చంద్రయ్య, వెంకట్రాద్రి, వెంకటనారాయణ, వెంకన్న, స్వరాజ్యం, కృష్ణారెడ్డి, గోపయ్య తదితరులు పాల్గొన్నారు.

పోలీస్ స్టేషన్‌కు చేరిన పదో తరగతి ప్రశ్నాపత్రాలు

మఠంపల్లి పోలీస్ స్టేషన్‌లో ప్రశ్నాపత్రాలతో అధికారులు

మఠంపల్లి, మార్చి 10: ఈ నెల 21వ తేదీ నుంచి జరుగనున్న పదో తరగతి పరీక్షల ప్రశ్నాపత్రాలు సోమవారం మఠంపల్లి పోలీస్ స్టేషన్‌కు చేరాయి. ప్రశ్నాపత్రాలను పటిష్ట భద్రత నడుమ ఉంచినట్లు సంబంధిత అధికారులు తెలిపారు. మండలంలోని సాంఘిక సంక్షేమ గురుకుల బాలికల పాఠశాల, వీవీ హైస్కూల్, సెయింట్ ఆన్స్ పాఠశాలల్లో పరీక్షలు నిర్వహించనున్నట్లు వెల్లడించారు. కార్యక్రమంలో గరిడేపల్లి మండల విద్యాధికారి పి.చక్రునాయక్, పరీక్షల చీఫ్ సూపరింటెండెంట్ పెనుగొండ శ్రీనివాస్, డిపార్ట్‌మెంట్ అధికారులు ఫాతిమా, వేముల శ్రీను, రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

హెచ్ఐవీ నియంత్రణపై అవగాహన

గరిడేపల్లి, మార్చి 10: ఉమ్మడి నల్లగొండ జిల్లా ఎయిడ్స్ నియంత్రణ సంస్థ సౌజన్యంతో అభినవ ఆర్ట్స్ అకాడమీ బృందం సభ్యులు మండల కేంద్రంతో పాటు పొనుగోడులో సోమవారం కళాజాత నిర్వహించి హెచ్ఐవీ నియంత్రణకు తీసుకోవాల్సిన చర్యలపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో బృందం లీడర్ పరమేశ్, కళాకారులు నరసింహ, ప్రవీణ్, లింగస్వామి, శైలజ, డీఆర్పీ నరసింహాచారి, సుజాత, ఆశ వర్కర్లు పాల్గొన్నారు.

సూర్యాపేట అర్బన్: హెచ్ఐవీపై అవగాహన కలిగి ఉన్నప్పుడే దాని నివారణ సాధ్యం అవుతుందని డాక్టర్ మద్దిలేటి పసుపుల అన్నారు. జిల్లా కేంద్రంలోని ఎస్వీ డిగ్రీ కళాశాలలో ఎన్ఎస్ఎస్ యూనిట్, తెలంగాణ ట్రైబల్ వెల్ఫేర్ రెసిడెన్షియల్ కాలేజ్ ఫర్ ఉమెన్స్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆమె పాల్గొని మాట్లాడారు. హెచ్ఐవీ సోకిన వారిని ఆదరించి, వారికి మానసికంగా ధైర్యం అందించాలని అన్నారు. ప్రిన్సిపాల్స్ వెంకటేశులు, సునీల, అధ్యాపకులు పాల్గొన్నారు.

టాలెంట్ టెస్ట్‌లో 'గ్రీన్‌వుడ్' విద్యార్థుల ప్రతిభ

విద్యార్థులను సన్మానిస్తున్న గ్రీన్‌వుడ్ పాఠశాల యాజమాన్యం

హుజూర్‌నగర్, మార్చి 10: హైదరాబాద్‌లోని రవీంద్రభారతిలో ఆదివారం నిర్వహించిన ఎయిమ్స్ ఒలింపియాడ్ టాలెంట్ టెస్ట్‌లో హుజూర్‌నగర్‌లోని గ్రీన్‌వుడ్ పాఠశాల విద్యార్థులు ప్రతిభ చాటారు. ఈ సందర్భంగా నేషనల్, రాష్ట్ర, జోనల్ స్థాయి ర్యాంకులు సాధించిన విద్యార్థులు ప్రహర్ష, రిషిక, సనివిక, అరిశ్‌రెడ్డి, జయ, ఆదిత్య, సారికలను సోమవారం పాఠశాల యాజమాన్యం తుమ్మ మర్రెడ్డి, సరిత ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్
NAMASTHE TELANGANA CLASSIFIEDS
PLOT FOR SALE
★శ్రీశైలం హైవే 4th సిటీ, ఫ్యూచర్ సిటీ, మహేశ్వరంలో రూ. 5,000/-లకే గజం ఫాంల్యాండ్... ఇప్పుడు అతి చిన్న పెట్టుబడి, రేపు ఊహించని రాబడి... Cont: 8008091512.
NT-337316
గమనిక
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.
మీకు కావలసిన సమాచారం కొరకు సులభమైన మార్గం... మన "నమస్తే తెలంగాణ" క్లాసిఫైడ్స్‌లో ప్రకటన ఇవ్వడం...
ప్రతి 4 లైన్ల క్లాసిఫైడ్‌కు 200/-
ప్రతి అదనపు లైన్‌కు 50/-
Note: 3+1 Scheme Available
Minimum 4 Lines, Extra Line - Extra Amount
5% GST అదనం
పూర్తి వివరాలకు:
నమస్తే తెలంగాణ యూనిట్ కార్యాలయం, గ్రా॥ చర్లపల్లి, మం॥ నల్లగొండ.
నల్లగొండ: 9182777626 | నల్లగొండ: 9182777635 | దేవరకొండ: 9182777635
హాలియా: 9182777059 | సూర్యాపేట: 9182777630 | భువనగిరి: 9182777638
మిర్యాలగూడ: 9182777059 | కోదాడ: 9182777630 | చౌటుప్పల్: 9182777638

ప్రజావాణి దరఖాస్తులను త్వరితగతిన పరిష్కరించాలి

● కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్

పోస్టర్‌ను ఆవిష్కరిస్తున్న కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్ తదితరులు

సూర్యాపేట, మార్చి 10: ప్రజావాణిలో వచ్చే దరఖాస్తులకు అధిక ప్రాధాన్యం ఇచ్చి ఫిర్యాదుదారుల సమస్యలను త్వరితగతిన పరిష్కరించాలని కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్ అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్‌లోని సమావేశ మందిరంలో ప్రజావాణి కార్యక్రమం నిర్వహించగా, జిల్లా నలుమూలల నుంచి 73 మంది తమ సమస్యల పరిష్కారానికి దరఖాస్తు చేసుకున్నారు. అనంతరం అధికారులతో నిర్వహించిన సమావేశంలో కలెక్టర్ మాట్లాడుతూ.. ప్రభుత్వ నిబంధనల మేరకు ప్రజావాణి దరఖాస్తులు పరిష్కరించాలని సూచించారు. వేసవి కాలాన్ని దృష్టిలో పెట్టుకొని ప్రజలు వడదెబ్బకు గురికాకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలపై వైద్యారోగ్య శాఖ సిబ్బంది అవగాహన కల్పించాలని అన్నారు. ఉపాధి హామీ పనులు జరిగే ప్రదేశాల్లో కూలీలకు షేడ్ నెట్స్ ఏర్పాటు చేయాలని, తాగునీటి సౌకర్యం కల్పించాలని, ఓఆర్ఎస్ ప్యాకెట్లు అందుబాటులో ఉంచాలని చెప్పారు. గ్రామాల్లో తాగునీటి ఎద్దడి రాకుండా ఎప్పటికప్పుడు పరిశీలించాలని ఆదేశించారు. అనంతరం తెలంగాణ స్టేట్ ఆల్ సీనియర్ సిటిజన్స్ అసోసియేషన్ జిల్లా శాఖ సభ్యులతో కలిసి 'తల్లిదండ్రులు, వయోధికుల పోషణ, సంక్షేమ చట్టం 2007, నియమావళి 2011' వాల్ పోస్టర్లను కలెక్టర్ ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ రాంబాబు, జడ్పీ సీఈఓ అప్పారావు, డీఈఓ అశోక్, డీఎఫ్ఓ సతీశ్‌కుమార్, ఇతర జిల్లా అధికారులు పాల్గొన్నారు.

'ఉపాధి హామీ పనులను సక్రమంగా నిర్వహించాలి'

సామాజిక తనిఖీ ప్రజావేదికలో రికార్డులను తనిఖీ చేస్తున్న అదనపు పీడీ శిరీష

సూర్యాపేట రూరల్, మార్చి 10: గ్రామాల్లో ఉపాధి హామీ పనులను సక్రమంగా నిర్వహించాలని అదనపు పీడీ శిరీష అధికారులకు సూచించారు. సోమవారం స్థానిక మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో ఉపాధి హామీ పనులపై నిర్వహించిన 15వ విడత సామాజిక తనిఖీ ప్రజావేదికలో ఆమె పాల్గొని మాట్లాడారు. ఉపాధి పనుల్లో అక్రమాలు జరిగితే చర్యలు తప్పవని హెచ్చరించారు. ఉపాధి హామీ సిబ్బంది తమ కార్యాలయాల్లో విధిగా అందుబాటులో ఉండాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీఓ బాలకృష్ణ, ఎంపీఓ లింగారెడ్డి, ఎస్ఆర్పీ సురేశ్, ఏపీఓ వెంకన్న పాల్గొన్నారు.

'రైతాంగ సమస్యలను పరిష్కరించాలి'

ఆర్డీఓ కార్యాలయం ఎదుట నిరసన తెలుపుతున్న నాయకులు

కోదాడ, మార్చి 10: రైతాంగ సమస్యలను ప్రభుత్వం తక్షణమే పరిష్కరించాలని తెలంగాణ రాష్ట్ర రైతు సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు బొల్లు ప్రసాద్ డిమాండ్ చేశారు. రాష్ట్ర రైతు సంఘం పిలుపు మేరకు సోమవారం కోదాడ ఆర్డీఓ కార్యాలయం ఎదుట రైతులతో కలిసి ధర్నా నిర్వహించారు. రైతుల సమస్యలపై ఆర్డీఓ సూర్యనారాయణకు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ప్రసాద్ మాట్లాడుతూ నేటి వరకు రూ.2 లక్షల రుణం మాఫీ కానీ రైతులకు వెంటనే మాఫీ చేయాలని అన్నారు. సాగు భూములన్నిటికీ రైతు భరోసా నిధులు విడుదల చేయాలని, సన్నధాన్యం విక్రయించిన రైతులకు బోనస్ డబ్బులు జమ చేయాలని, కౌలు రైతులకు గుర్తింపు కార్డులు ఇచ్చి రైతు భరోసా నిధులు ఇవ్వాలని కోరారు. కార్యక్రమంలో రైతు సంఘం జిలా ప్రధాన కార్యదర్శి దొడ్డ వెంకటయ్య, నాయకులు బత్తినేని హనుమంతరావు, పాపిరెడ్డి, మాతంగి ప్రసాద్, కమతం పుల్లయ్య, మాతంగి గాంధీ, కొండ కోటేశ్వరరావు, లతీఫ్, రెహమాన్, జానీ పాల్గొన్నారు.

'ఎస్సీ వర్గీకరణ నివేదికలోని లోపాలను సరిజేయాలి'

కోదాడలో డప్పులతో ప్రదర్శన చేపడుతున్న నాయకులు

కోదాడ రూరల్, మార్చి 10: ఎస్సీ వర్గీకరణపై రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాటు చేసిన జస్టిస్ షమీమ్ అక్తర్ కమిషన్ నివేదికలోని లోపాలను సరిజేసి వర్గీకరణ చేపట్టాలంటూ సోమవారం ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో కోదాడలో డప్పులతో ప్రదర్శన నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు నాయకులు మాట్లాడుతూ మాదిగలకు 11 శాతం రిజర్వేషన్ కల్పించాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ నియోజకవర్గ ఇన్‌చార్జి ఏపూరి రాజు, రాష్ట్ర నాయకులు యలమర్తి రాముమాదిగ, ఏపూరి సత్యరాజు, చిన్న వెంకట్రావ్, కాంపాటి పుల్లయ్య, బచ్చలకూరి వెంకన్న, కొత్తపల్లి అంజయ్య, పాతకోట్ల నాగరాజు, కుక్కల కృష్ణ, కొండపల్లి సూర్యప్రకాశ్, ఎల్.శ్రీను, గద్దల అశోక్ తదితరులు పాల్గొన్నారు.

'ఎన్నికల హామీలను నెరవేర్చాలి'

సమావేశంలో మాట్లాడుతున్న నాగార్జున్‌రెడ్డి

సూర్యాపేట రూరల్, మార్చి 10: ఎన్నికల ముందు ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేర్చాలని సీపీఎం జిల్లా కార్యదర్శి మల్లు నాగార్జున్‌రెడ్డి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సోమవారం జిల్లా కేంద్రంలోని మల్లు వెంకటనర్సింహారెడ్డి భవన్‌లో సీపీఎం త్రీటౌన్ కమిటీ సభ్యుడు మందడి రాంరెడ్డి అధ్యక్షతన నిర్వహించిన సూర్యాపేట మండల త్రీటౌన్ ఉమ్మడి సమావేశానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. కాంగ్రెస్ పార్టీ ఎన్నికల ముందు ప్రజలకు అనేక వాగ్దానాలు చేసి నేడు వాటిని అమలు పరచడంలో పూర్తిగా విఫలం చెందిందని విమర్శించారు. ప్రజా సమస్యల పరిష్కారం కోసం ఈ నెల 11 నుంచి సీపీఎం పోరుబాట కార్యక్రమం నిర్వహిస్తున్నామని, ప్రజలందరూ పాలుపంచుకోవాలని కోరారు. జిల్లా కమిటీ సభ్యుడు మేకనబోయిన శేఖర్, చిట్లంకి యాదగిరి, సత్యనారాయణరెడ్డి, సత్యం, లింగయ్య, శేఖర్‌రెడ్డి, వీరారెడ్డి, మోహన్‌రెడ్డి, సైదమ్మ, భిక్షం, ధనమూర్తి, లాజరు, చంద్రారెడ్డి, పారిజాత పాల్గొన్నారు.

సావిత్రీబాయి పూలేకు నివాళి

తుంగతుర్తి: సావిత్రీబాయి పూలే విగ్రహానికి పూలమాల వేస్తున్న బీఆర్ఎస్ నాయకులు

కోదాడలో సావిత్రీబాయి పూలే చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పిస్తున్న బీఆర్ఎస్ నాయకులు

కోదాడ, మార్చి 10: సాంఘిక దురాచారాలపై సావిత్రీబాయి పూలే అలుపెరుగని పోరాటం చేశారని బీఆర్ఎస్ కోదాడ పట్టణ అధ్యక్షుడు ఎస్‌కే.నయీం అన్నారు. దేశంలో తొలి మహిళా ఉపాధ్యాయురాలు సావిత్రీబాయి పూలే వర్ధంతిని పురస్కరించుకొని సోమవారం కోదాడలో ఆమె చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఇంటికే పరిమితమైన మహిళలకు చదువు నేర్పించి సమాజంలో తలెత్తుకొని జీవించేలా కృషి చేశారని కొనియాడారు. కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్లు మేదర లలిత, మామిడి రామారావు, అలవాల వెంకట్, బీఆర్ఎస్ సీనియర్ నాయకులు సంగిశెట్టి గోపాల్, కర్ల సుందర్‌బాబు, చింతల లింగయ్య, షేక్ ఆదామ్, కాసాని మల్లయ్య, చలిగంటి వెంకట్, చీమ శ్రీనివాసరావు, బచ్చలకూరి నాగరాజు, మాదాల ఉపేందర్, సోమపంగు నాగరాజు, గొర్రె రాజేశ్, బొర్రా వంశీ, పి.శంకర్, వేముల వీరబాబు, రెడ్డిబోయిన నరేశ్‌యాదవ్, వెలిశాల పురుషోత్తమ్ తదితరులు పాల్గొన్నారు.

తుంగతుర్తి: మండల కేంద్రంలో సావిత్రీబాయి పూలే విగ్రహానికి బీఆర్ఎస్ నాయకులు పూలమాల వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు తాటికొండ సీతయ్య, జిల్లా నాయకుడు గుండగాని రాములుగౌడ్, నాయకులు నరేశ్ నాయక్, మాన్సింగ్ నాయక్, యాకు నాయక్, గోపగాని శ్రీనివాస్, గోపగాని రమేశ్, మల్లేశ్, సాయికిరణ్, వెంకటేశ్, నాగమల్లు, గోపగాని వెంకన్న, కడారి దాసు తదితరులు పాల్గొన్నారు.

రోడ్డు ప్రమాదంలో మాజీ కౌన్సిలర్ మృతి

హుజూర్‌నగర్, మార్చి 10: రోడ్డు ప్రమాదంలో మాజీ కౌన్సిలర్ మృతిచెందిన సంఘటన హుజూర్‌నగర్‌లో సోమవారం చోటుచేసుకుంది. వివరాలిలా ఉన్నాయి.. కాంగ్రెస్ పార్టీకి చెందిన మాజీ కౌన్సిలర్ కస్తాల శ్రావణ్‌కుమార్ (42) పని నిమిత్తం ద్విచక్ర వాహనంపై వెళ్తున్న క్రమంలో ప్రమాదవశాత్తు ముందున్న మరో ద్విచక్ర వాహనాన్ని ఢీకొట్టి కిందపడ్డాడు. ఈ ప్రమాదంలో ఆయనకు తీవ్ర గాయాలు కాగా మెరుగైన వైద్యం కోసం కుటుంబ సభ్యులు ఖమ్మం తరలిస్తుండగా మార్గం మధ్యలో మృతిచెందాడు. శ్రావణ్‌కుమార్ మృతి పట్ల పలువురు సంతాపం వ్యక్తం చేశారు.

ల్యాప్‌టాప్ చోరీకి పాల్పడిన ఇద్దరి అరెస్ట్

అనంతగిరి, మార్చి 10: ల్యాప్‌టాప్ చోరీకి పాల్పడిన ఇద్దరిని అనంతగిరి పోలీసులు అరెస్ట్ చేశారు. ఎస్ఐ నవీన్‌కుమార్ తెలిపిన వివరాల ప్రకారం.. మండలంలోని బొజ్జగూడెం తండా వద్ద సోమవారం పోలీసులు వాహనాల తనిఖీ చేపట్టారు. బైక్‌పై అటు వైపు వచ్చిన ముగ్గురిని ఆపి తనిఖీ చేయగా ల్యాప్‌టాప్ కనిపించింది. దానిపై ఆరాదీయగా అల్వాలపురం గ్రామానికి చెందిన రాయబరపు వేల్రాద్రి ఇంట్లో ల్యాప్‌టాప్‌ను దొంగిలించినట్లు పోలీసులు గుర్తించారు. దీంతో దొంగతనానికి పాల్పడిన ఇటిక్యాల ఫణిచంద్, షేక్ నాగులమీరాను అరెస్ట్ చేశామని, మరో నిందితుడు భానుప్రసాద్ పరారీలో ఉన్నాడని, వారి నుంచి ల్యాప్‌టాప్, బైక్, రూ.15 వేలు స్వాధీనం చేసుకున్నామని ఎస్ఐ తెలిపారు.

'ఉపాధి కూలీలకు సౌకర్యాలు కల్పించాలి'

మఠంపల్లి, మార్చి 10: మండలంలో ఉపాధి హామీ పనులకు హాజరయ్యే కూలీలకు కనీస సౌకర్యాలు కల్పించాలని బీఆర్ఎస్ పార్టీ మండల యువ నాయకుడు నందిపాటి సోమయ్య డిమాండ్ చేశారు. ఈ మేరకు సోమవారం మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీడీఓ జగదీశ్, అధికారులకు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా సోమయ్య మాట్లాడుతూ కూలీలకు ఓఆర్ఎస్ ప్యాకెట్లు, ఫస్ట్ ఎయిడ్ కిట్ అందుబాటులో ఉంచాలని, టెంట్ సౌకర్యం కల్పించాలని కోరారు. నాయకులు ఆరాల నాగరాజు, కస్తాల వీరస్వామి తదితరులు పాల్గొన్నారు.

నేడు విద్యుత్ సరఫరాలో అంతరాయం

చిలుకూరు, మార్చి 10: మండల పరిధిలోని బేతవోలు విద్యుత్ సబ్‌స్టేషన్ పరిధిలో ఫీడర్ లైన్ మరమ్మతుల కారణంగా మంగళవారం విద్యుత్ సరఫరాలో అంతరాయం ఏర్పడుతుందని ట్రాన్స్‌కో ఏఈ రామినేని శ్రీనివాసరావు సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. బేతవోలు, ఆచార్యులగూడెం, చెన్నారిగూడెం, పోలెనిగూడెం, జెర్రిపోతులగూడెం, సీతారామతండా గ్రామాల్లో ఉదయం 10 గంటల నుంచి మధ్యాహ్నం 2 వరకు విద్యుత్ అంతరాయం ఉంటుందని తెలిపారు.

క్షయ వ్యాధి శిబిరం

అనంతగిరి, మార్చి 10: మండలంలోని గోల్‌తండాలో సోమవారం క్షయ వ్యాధి శిబిరం నిర్వహించారు. ఈ సందర్భంగా వైద్యురాలు సృజన ప్రజలకు క్షయ వ్యాధి పరీక్షలు నిర్వహించారు. అనంతరం ఆమె మాట్లాడుతూ ఎడతెరిపి లేని దగ్గు, జ్వరం, ఆయాసం, ఆకలి మందగించడం, బరువు కోల్పోవడం, ఛాతిలో మంటవంటి ఒకటి, రెండు లక్షణాలు ఉన్నట్టయితే టీబీ కేసులుగా అనుమానించి పరీక్షలు చేయించుకోవాలని, వ్యాధి నిర్ధారణ అయితే మందులు వాడి పూర్తిగా నిర్మూలించవచ్చని తెలిపారు. కార్యక్రమంలో వైద్య సిబ్బంది సుభాషిణి, సైదులు, ఉపేందర్, ఉమామహేశ్వరి, స్వాతి, పరమేశ్వరి, ప్రసాద్, కిరణ్‌కుమార్, మాధవరెడ్డి, రవి పాల్గొన్నారు.

పథకాలపై కళా ప్రదర్శన

తిరుమలగిరి, మార్చి 10: మండలంలోని జలాల్‌పురం గ్రామంలో తెలంగాణ సాంస్కృతిక కళా బృందం జిల్లా టీం లీడర్ పాలకుర్తి శ్రీకాంత్ ఆధ్వర్యంలో ప్రభుత్వ సంక్షేమ పథకాలు, తదితర అంశాలపై సోమవారం అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా కళా బృందం సభ్యులు యువత డ్రగ్స్, గంజాయి వంటి మాదక ద్రవ్యాలకు బానిసలు కావొద్దని తమ ఆట పాటలతో అవగాహన కల్పించారు.

గంజాయి పట్టివేత.. నిందితుడికి రిమాండ్

వివరాలు వెల్లడిస్తున్న ఎస్పీ నరసింహ

సూర్యాపేట టౌన్, మార్చి 10: గంజాయిని తరలిస్తున్న ఓ వ్యక్తిని అరెస్ట్ చేసి 30 కిలోలు స్వాధీనం చేసుకున్నట్లు ఎస్పీ కె.నరసింహ తెలిపారు. జిల్లా పోలీస్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వివరాలను వెల్లడించారు. ఒడిశాకు చెందిన సనుఖిలా అలియాస్ శ్రీను తన సమీప గ్రామమైన ఉల్లికొండకు చెందిన పూర్ణ వద్ద గంజాయిని తక్కువ ధరకు కొనుగోలు చేసి బయట ఎక్కువ రేటుకు అమ్ముతుండేవాడు. ఈ క్రమంలోనే పూర్ణ వద్ద 30 కిలోల గంజాయిని కొనుగోలు చేసి బస్తాలో పెట్టుకొని హైదరాబాద్‌లో విక్రయించేందుకు ఒడిశాలో లారీ ఎక్కాడు. సోమవారం లారీ డ్రైవర్ మునగాల మండల కేంద్రానికి చేరుకోగానే మరో ప్రాంతానికి వెళ్తానని చెప్పడంతో శ్రీను అక్కడ దిగి హైదరాబాద్ వెళ్లేందుకు వాహనాలు ఆపుతుండగా బ్లూ కోర్ట్ పోలీసులు అనుమానించి స్టేషన్‌కు తరలించి విచారించారు. దీంతో గంజాయి వ్యాపారం చేస్తున్నట్లు శ్రీను అంగీకరించాడు. ఈ కేసులో పూర్ణ పరారీలో ఉండగా శ్రీను నుంచి 30 కిలోల గంజాయితో పాటు ఒక సెల్‌ఫోన్‌ను స్వాధీనం చేసుకున్నామన్నారు. నిందితుడిని అరెస్ట్ చేసి రిమాండ్‌కు తరలించినట్లు ఎస్పీ వివరించారు. నిందితుడిని పట్టుకున్న మునగాల ఎస్ఐ బి.ప్రవీణ్‌కుమార్, హెడ్ కానిస్టేబుళ్లు శ్రీనివాస్, లక్ష్మీనారాయణ, కానిస్టేబుళ్లు శివ, కోటేశ్వర్‌రావు, ఎల్లారెడ్డి, సతీశ్, రాంబాబు, పర్యవేక్షణ చేసిన సీఐ రామకృష్ణారెడ్డిని ఎస్పీ అభినందించారు.

ఉద్యోగాల పేరుతో డబ్బులు వసూలు.. నకిలీ డీఎస్పీ అరెస్టు

● రూ.18 లక్షల నగదు, కారు స్వాధీనం

సూర్యాపేట టౌన్, మార్చి 10 : ఉద్యోగాలు ఇప్పిస్తానని అమాయక యువత నుంచి డబ్బులు వసూలు చేస్తున్న నకిలీ డీఎస్పీని సూర్యాపేట పట్టణ పోలీసులు అరెస్టు చేశారు. అతని నుంచి రూ.18లక్షల నగదు, ఒక కారు, పోలీస్ యూనిఫాం, రెండు డమ్మీ మ్యాన్ ప్యాక్‌లు స్వాధీనం చేసుకున్నారు. జిల్లా పోలీసు కార్యాలయంలో సోమవారం సూర్యాపేట ఎస్పీ కె.నరసింహ కేసు వివరాలు వెల్లడించారు. మట్టపల్లి గ్రామానికి చెందిన బత్తుల శ్రీనివాసరావు తనను తాను డీఎస్పీగా పరిచయం చేసుకొని అమాయక నిరుద్యోగులకు పోలీస్‌శాఖలో, సివిల్ సప్లయ్‌లో ఉద్యోగాలు ఇప్పిస్తానని చెప్పి వారి వద్ద డబ్బులు తీసుకొని జల్సాలు చేస్తున్నాడు. గతంలో శ్రీనివాస్‌రావుపై మఠంపల్లి, రాజమండ్రి 2 టౌన్, నర్సరావుపేట రూరల్, త్రిపురాంతకం, మెడికొండూర్, మర్కాపురంలో 2022లో ఇదే విధంగా మోసం చేయడంతో కేసులు నమోదై జైలుకు వెళ్లి బెయిలుపై వచ్చాడు. తిరిగి సెప్టెంబర్ 2024లో కొంత మందిని ఆటో డ్రైవర్లు, నాయీ బ్రాహ్మణుల ద్వారా కొంత మందిని డీఎస్పీగా పరిచయం చేసుకున్నాడు. అదే విధంగా కోదాడలో ఒక అమ్మాయికి ఎస్ఐ ఉద్యోగం ఇప్పిస్తానని ఆమె వద్ద రూ రూ.36లక్షలు, జూనియర్ అసిస్టెంట్ ఉద్యోగం ఇప్పిస్తానని ఏపీలోని గురజాలకు చెందిన వ్యక్తి వద్ద, కానిస్టేబుల్ ఉద్యోగాలు ఇప్పిస్తానని మరి కొందరి వద్ద డబ్బులు తీసుకున్నాడు. ఈ క్రమంలో సోమవారం జిల్లా కేంద్రంలోని శ్రీగ్రాండ్ హోటల్‌లో ఓ వ్యక్తి అనుమానాస్పదంగా ఉన్నాడని హోటల్ యాజమాన్యం ఇచ్చిన సమాచారంతో పోలీసులు శ్రీనివాస్‌ను అరెస్టు చేశారు. బాధితురాలి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేశారు. శ్